28–2–1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :6 3సంచిక :9 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

**ఆ కా ం క్ష**

27–2–92న ప్రారంభింపబడిన

మురళీకృష్ణ 70

రెస్టారెంట్ దిగ్విజయం కావాలని మా ఆకాంక్ష

రొటేరియన్ D.C.హరిబాబు

నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

పదవుల పంపకంలో

# నెల్లూరుకు నామమేనా?

పిసిసి న్యూసెన్స్ నిరవధికంగా వాయిదాపడటంతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి దృష్టి ... కార్పొరేషన్ ఛైర్మన్ గిరులపై ... ఏడాదిన్నర పై నుంచి నానుతున్న పదవుల పంపకం ఇది. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, జిల్లాస్థాయి సంస్థలు వందల సంఖ్యలో ఖాళీగా వున్నాయి. మార్కెటింగ్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, స్పిన్నింగ్ మిల్లు, ప్రతి జిల్లాలోనూ వున్నాయి. చెన్నారెడ్డి గారు నియామకం జరిపిన కార్పొరేషన్ ఛైర్మన్ల పదవీ కాలం గత డిసెంబర్ లోనే పూర్తయిపోయింది. వీటన్నింటినీ ఇప్పుడు పంచాలి! క్లిష్ట పరిస్థితులలో అయితే ఇది పెద్ద ఎక్సర్‌సైజు కాని ఇప్పుడు జనార్ధనరెడ్డికి ఎదురులేని కాలం నడుస్తున్నది. అందువల్ల ఎవరికి ఏ పదవి ఇచ్చినా ఎవరూ గుర్రుమిర్రులనే అవకాశం కన్పించడంలేదు. అందువల్లే

## పెంచలయ్యకు ప్రాప్తం వుంటుందా?

ఆయన అభిమానాలు, దురభిమానాలు; అనుచర, ప్రత్యర్థి వర్గాలు; లాయల్ అనే లాయలిస్టులు; అగ్ర వెనుకబడిన కులాలు; హితులు, విరోధులు; ఎమ్మెల్యేలు, నాన్ ఎమ్మెల్యేలుగా పదవీ లలామను లాలించగోరే వారి జాబితాలను విభజిస్తున్నారు. మార్చి రెండవ వారంలో ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలలోగా ఈ పని పూర్తిచేయాలనే తలంపు వున్నట్లుంది.

ఈ పంపకంలో నెల్లూరుకు ఏదైనా ఛాన్సు వుంటుందా అని పరిశీలిస్తే పెద్దగా కన్పించడం లేదు. ఇప్పటికే ఏపి. ఎస్ఎఫ్‌సి, ఒక మంత్రిత్వం, పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ, ఆర్.టి.సి. రీజినల్ ఛైర్మనిత్వం నెల్లూరులో వున్నాయి. ఇంతకు మించి జిల్లాకు అవకాశం ఇచ్చే ఆలోచన ముఖ్యమంత్రికి వున్నట్లు కన్పించడం లేదు. ఎవరిని ఔను, కాదన్నా పసల పెంచలయ్య ను ప్రత్యేకంగా గమనించవలసిన బాధ్యత ముఖ్యమంత్రి పై వుంది. పెంచలయ్యకు మంత్రిత్వం పట్లనే మోజు. జిల్లాలో ఆల్‌రెడీ ఒక మంత్రి ఉన్నాడుకదా అంటారు. – కాని ఒకరికి ముగ్గురు మంత్రులున్న జిల్లాలు ఎన్ని లేవు అన్నది ప్రశ్న. జిల్లాలో ఎప్పుడూ ఏ హరిజన నాయకుడూ మంత్రి కాలేదు. అన్ని అర్హతలూ వున్న పెంచలయ్యకు ఆ అవకాశం ఇచ్చి చూసి వుంటే బాగుండేది. కనీసం మంత్రిత్వంతో సమానమైన పదవికి అయినా పెంచలయ్యకు, ఈ పంపకంలో ప్రాప్తివుందో లేదో చూడాలి!

ఆయన తప్ప ఇంకెవ్వరూ కన్పించడంలేదు – పదవి పొంద గల్గేవారు– గౌస్ మొహిద్దీన్ కు వక్ఫ్ పెత్తనం లభిస్తుందేమో!

కార్పొరేషన్ వంటి పదవులు జిల్లాకు ఎప్పుడూ లభించవు; ఇప్పుడు జనార్ధనరెడ్డి ముఖ్య మంత్రిత్వం వల్ల ఆకొరత తీరి వుండాలి. కాని అన్నీ తన జిల్లాకే ఇచ్చి వేస్తున్నాడనే నిందకు భయపడి ఇప్పుడూ నామం పెడుతున్నట్లున్నారు.



## అధ్యక్షుడు పి.వి. యే!

ప్రధానమంత్రి శ్రీ పి.వి నరసింహా రావు ఎఐసిసి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఎప్పుడో.పి పూర్వ పూర్వ పూర్వ జన్మలోనే పివి చాణక్యుడి ఇంటిలో పురుడు పోసుకున్నట్లున్నారు. ఆ ప్రభావం ఇంగువ వాసన వలె జన్మ జన్మలకు ఆయన్ను అంటి పెట్టుకొని వచ్చి ఇప్పుడు ఉపయోగపడింది. ప్రజలు, కార్యకర్తల కళ్లముందు సంస్థాగత ఎన్నికలనబడే అందమైన, రంజైన నాటకాన్ని ఆరునెలల పాటు నడిపించి, చివరిసీనులో మాత్రం పాత పద్ధతినే అనుసరించి, ఏకగ్రీవంగా ఎన్నికైపోయారు. పార్టీలో, ప్రభుత్వంలో కూడా పగ్గాలు చేతపట్టుకున్నారు.

# సహకార సింహాసనం చేజారి పోయింది!

రాష్ట్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ చిట్టిబాబు ఎంపికైనాడు. కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సమీపబంధువు ఆయన. స్టేట్ అపెక్స్ బ్యాంకు అధ్యక్ష పదవి అంటే, సహకార సింహాసనం వంటిది. రాష్ట్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు లన్నింటి పెత్తనమూ అపెక్స్ బ్యాంకుదే. అబిడ్స్‌లోని ఆ సంస్థ భవనం చూస్తే చాలు – ఈ పదవిలోని రంజు తెలుసుకోవడానికి! అంతటి కీలకమైన పదవికి అభ్యర్థినే ఎంపిక చేయడం అంత సులభమైన విషయం కాదు కదా? నెల్లూరు బ్యాంకు ఛైర్మన్ శ్రీ వేమారెడ్డి రామచంద్రా రెడ్డి సహజంగానే ఈ పదవికి ఆశ పడ్డారు. అందులో తప్పు లేదు కూడా! రామచంద్రారెడ్డికి స్థాయి

## వేమారెడ్డి ఆశ నిరాశ!

వుంది, అనుభవముంది. ముఖ్యమంత్రి నుంచి ఆశించే హక్కు కూడా ఉంది; ముఖ్యమంత్రికి వేమారెడ్డి వారి పట్ల అభిమానం ప్రదర్శించవలసిన బాధ్యతా ఉంది. కానీ అవేవీ ఈ ఎంపికలో ఉపకరించలేదు. రాష్ట్రంలో పదవుల పంపకమంతా ఒక కులం వారికే జరుగుతున్నదన్న అలజడి రామచంద్రారెడ్డి ఆశను నిరాశ చేసింది. జిల్లా బ్యాంకు అధ్యక్షుల్లో మెజారిటీ ఆ కులం వారే. ప్రభుత్వం నామినేట్ చేసే పదవులకు కులాల కోటా వర్తిస్తుంది తప్ప, గెల్చుకొని వచ్చిన తమను ఇబ్బంది పెట్టవద్దని వీరందరూ కలసి ముఖ్యమంత్రికి విన్నవించారు. కాని ఈ పదవికి రెడ్డిని ఎంపికచేస్తే తనకు చిక్కు వస్తుందని ఆయన భావించి నట్లున్నాడు. అందరు అధ్యక్షులనూ పిలిపించి, బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చి, కూల్‌గా చిట్టిబాబు పేరున్న సీల్డు కవరు అందించారు. ఎవరూ ఏమీ మాట్లాడలేకపోయారు. రామచంద్రారెడ్డి గారిని ప్రత్యేకంగా పిల్చి పరిస్థితి వివరించి, సర్దుకపొమ్మని కూడా సూచించా రట. ఆయన సర్దుకొన్నాడు.

*

ప్రియా సిమెంట్ వినియోగదారులకు శుభవార్త!

కంప్యూటర్ టెక్నిక్‌తో డ్రైప్రాసెస్‌లో గట్టిదనం, నాణ్యత, పొదుపుగల సిమెంట్ తయారు చేసిన నిర్మాతలుగా పేరు పొందిన

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్‌వారు

ఇప్పుడు ఎక్కువ గట్టిదనం చాలా పటిష్ఠమైన నిర్మాణానికి

43 గ్రేడ్ సిమెంట్

ఉత్పత్తి చేసి అమ్మకాలు మొదలుపెట్టారు.

వినియోగదారులకు వారుఖర్చుపెట్టిన ప్రతి రూపాయికి పూర్తివిలువ యివ్వగలిగింది ప్రియా సిమెంట్ మాత్రమే.

సాధారణ పోర్టులాండ్ సిమెంట్ 43 గ్రేడ్

అంటే మరింత గట్టిదనం! మరింత పొదుపు! మరింత నాణ్యత!



సిమెంట్ రంగంలో రారాజు

ప్రియా సిమెంట్

Priyadarshini Cement Ltd.

RAJBHAVAN ROAD, HYDERABAD – 500 482

# నెల్లూరు పురపాలక సంఘము

## ఫారము —ఎ

కట్టడము వైశాల్యము చదరపుమీటరు

నెలసరి అద్దె నిర్ణయ ప్రకటన

రూలు– 2(V) చూడుము

అద్దె విలువ భోగట్టా సంవత్సరము 1992

*పట్టణ విభాగం వరుస సంఖ్య—1*

*విభాగములోని ప్రాంతములు/ప్రదేశములు*

| ప్రదేశముల పేర్లు | ఇంటి నెంబర్లు నుండి | వరకు |
|---|---|---|
| ఆనకట్ట రోడ్డు | 7/1 | 7/15 |
| గొల్లపాలెం | 8/1 | 8/258 |
| | 7/108 | 7/881/8 |
| రంగనాయకులపేట | 7/16 | 7/107 |
| | 8/259 | 8/856ఎ |
| కపాడిపాలెం | 9/1-2 | 9/912 |
| రైల్వేస్టేషన్ రోడ్డు | 7/351-1 | 7/351-3 |
| సంతపేట (ఉత్తరం వైపు) | 10/1-11ఎ | 10/900 |
| తూకుమానుమిట్ట | 11/1-11 | 11/434 |
| పాత ఆసుపత్రి రోడ్డు (ఉత్తరం వైపు) | 12/9 | 12/43 |
| మునిసిపల్ ఆఫీసురోడ్డు | 12/99-1 | 12/199ఎ |

| భవనముల వివరములు (క్యాటగిరి) | ఉపయోగ విధానము | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ఎ నివాసము రూ.పై | బి షాపులు రూ.పై | సి ప్రజోపయోగ భవనములు రూ.పై | డి వాణిజ్య సంస్థలు రూ.పై | ఇ పరిశ్రమలు రూ.పై | ఎఫ్ సినిమా హాళ్లు రూ.పై. |
| ఎ) ఆర్.సి.సి విలాసవంత భవనములు | 5.50 | 20.00 | 10.00 | 6.00 | -- | 12.00 |
| బి) ఆర్.సి.సి సామాన్య భవనములు | 5.00 | 12.50 | 9.50 | 5.00 | -- | 8.00 |
| సి) కొయ్య,ఇనుప దంతెల కప్పు, నాపరాయి కప్పు భవనములు | 3.75 | 10.00 | 6.50 | 9.00 | -- | -- |
| డి) మంగళూరు పెంకు, సిమెంటు, రేకులు, ఇనుపరేకుల కప్పు భవనములు | 3.50 | 4.00 | 3.50 | 4.50 | 3.50 | 6.00 |
| ఇ) గూన పెంకు కప్పు భవనములు | 3.50 | 5.50 | 4.00 | 4.00 | -- | -- |
| ఎఫ్) పూరి కప్పు ఇళ్ళు | 2.00 | 2.00 | 2.00 | 2.00 | 2.00 | -- |

*పట్టణ విభాగము వరుస సంఖ్య— 2*

*విభాగములోని ప్రాంతములు/ప్రదేశములు*

| ప్రదేశముల పేర్లు | ఇంటి నెంబర్లు నుండి వరకు |
|---|---|
| కోటమిట్ట | వార్డు 21/1నుండి 21/673వరకు |
| జండావీధి | –డిటో– |
| కుమ్మరి వీధి | వార్డు22/1నుండి22/210 |
| పెద్ద బజారు, సహాబ్‌పేట | వార్డు 23/1505 నుండి 23/1530 |
| ట్రంకురోడ్డు, ఆర్.ఆర్.వీధి, కొన్నలగడ్డవారి వీధి, ఆచారి వీధి, తిప్పరాజావారి వీధి, రాయాజి వీధి, కాపు వీధి, చిన్నబజారుఆచారి వీధి, పఠాతులవారి వీధి, కాకర్లవారివీధి, మండపాలవీధి | వార్డు13/1నుండి 640 |
| కాపువీధి, మండపాల వీధి, ట్రంకు రోడ్డు, నాయీ బ్రాహ్మణవీధి | వార్డు నెం.14/1 నుండి 445 |
| వాకలి వీధి, ట్రంకురోడ్డు, రాయాజివీధి, ఆచారి వీధి, పాత పోస్టు ఆఫీసురోడ్డు, ఎర్లవారి వీధి | వార్డు 17/1నుండి 503 |
| పెద్ద బజారు, చిన్న బజారు, పఠాతుల వారి వీధి, శిఖరంవారి వీధి, ఆచారివీధి, అర్యక్షంవారి వీధి, బారాదార్ వీధి, ట్రైకసరోడ్డు | వార్డు18/1నుండి670 |
| కుక్కల గుంట, నారాయణరావు పేట, గిడ్డంగి వీధి, కొరడా వీధి | వార్డు 12/226 నుండి 466 |
| సంతపేట, ములుమూడి బస్టాండు రోడ్డు, గ్రాండు ట్రంకురోడ్డు | వార్డు 11/784 నుండి 902 |
| కోటమిట్ట, కృష్ణమందిరం వీధి,చిన్నబజారు | వార్డు19/1నుండి472 |
| ఆర్.ఆర్.వీధి, శంకర అగ్రహారం, సుబేదారు పేట | వార్డు 15/195 248 |

| భవనముల వివరములు (క్యాటగిరి) | ఉపయోగ విధానము | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ఎ నివాసము రూ.పై | బి షాపులు రూ.పై | సి ప్రజోపయోగ భవనములు రూ.పై | డి వాణిజ్య సంస్థలు రూ.పై | ఇ పరిశ్రమలు రూ.పై | ఎఫ్ సినిమా హాళ్లు రూ.పై |
| ఎ) ఆర్.సి.సి విలాసవంత భవనములు | 6.00 | 20.00 | 12.00 | 9.00 | -- | 12.00 |
| బి) ఆర్.సి.సి సామాన్య భవనములు | 5.00 | 15.00 | 10.00 | 8.00 | 15.00 | 8.00 |
| సి) కొయ్య,ఇనుప దంతెల కప్పు, నాపరాయి కప్పు భవనములు | 4.50 | 12.00 | 8.00 | 6.50 | 10.00 | |
| డి) మంగుళూరు పెంకు, సిమెంటు, రేకులు, ఇనుప రేకుల కప్పు భవనములు | 4.00 | 9.00 | 5.00 | 5.00 | 10.00 | 6.00 |
| ఇ) గూన పెంకు కప్పు భవనములు | 3.00 | 6.00 | - | - | - | - |
| ఎఫ్) పూరి కప్పు ఇళ్ళు | 1.50 | - | - | - | - | - |

*పట్టణ విభాగము వరుస సంఖ్య – 3*

*విభాగములోని ప్రాంతములు/ప్రదేశములు*

| ప్రదేశముల పేర్లు | ఇంటి నెంబరు నుండి | వరకు |
|---|---|---|
| కోటమిట్ట, విఘ్నేశ్వరపురం, ట్రైకసరోడ్డు | వార్డు నెం. 20/1నుండి | 20/1993 |
| బ్రావర్స్‌పెట | వార్డు నెం. 22/569 నుండి | 22/736 |

తరువ 9 పేజీలో

"మురళీకృష్ణ" గోపాలయ్య

# ఆహ్వానం

**27-2-1992** తేది శుభముహూర్తాన

రాఘవ గ్రూప్ ఆఫ్ థియేటర్స్, రాఘవ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్

శ్రీ పి. ప్రసన్న కుమార్ రెడ్డి గారిచే

ప్రారంభించబడినవి

# మురళీకృష్ణ 70

## రెస్టారెంట్ వెజ్ & నాన్ వెజ్

# అప్సర

## A/C రెస్టారెంట్

వెజ్ & నాన్ వెజ్

# పిక్‌నిక్

## ఐస్‌క్రీమ్స్

మద్రాసు బస్టాండ్, నెల్లూరు




ప్రొప్రయిటర్స్:

G. సుబ్బారావు

G. మురళీకృష్ణ

V.H. బాబు

☎ 27388, 26888, 26844, 28529

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.